# విజయవాడ వార్త

## పిహెచ్‌సిలో 6పడకల డయాలసిస్ యూనిట్

ఎ కొండూరు, డిసెంబరు 9, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 6పడకల డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు పాలనాపరమైన అనుమతులు ఇచ్చినట్లు, మండలంలో చుట్టుప్రక్కల ప్రాంతాల్లో నాలుగు డయాలసిస్ యూనిట్లు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయమంత్రి డాక్టర్ భారతి పవార్ లోక్‌సభలో లేవనెత్తిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) 'శుక్రవారం' ప్రభాతవార్తకు చరవాణి ద్వారా తెలిపారు. జాతీయ జలజీవన్ మిషన్‌లో భాగంగా ఎ కొండూరు ప్రాంతాల ప్రజలకు రోఇత మంచినీరు సరఫరా చేయడానికి రూ.38కోట్లతో పథకాలు రూపుదిద్దుకుంటున్నామని, తదుపరి రూ.27కోట్లతో పైప్‌లైన్‌ల ద్వారా రక్షిత మంచినీరు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి భారతిపవార్ తెలిపారని కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. ఎ కొండూరు మండలంలో కిడ్నీ మహమ్మారి సోకి పిట్టల్లా రాలిపోతున్న దళిత, గిరిజన బిసి మైనార్టీ వర్గాలకు శాశ్విత పరిష్కారం చేపట్టాలని, భవిష్యత్ తరాలకు ఈ 'కిడ్నీ' వ్యాధి సోకకుండా ప్రజారోగ్యాన్ని కాపాడాలని ఎంపి నాని లోక్ సభలో కేంద్రమంత్రి భారతిపవార్ దృష్టికి తీసుకొనివెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయడం పట్ల మండలంలోని 15 గిరిజన తండాలకు చెందిన గిరిజనులు, దళితులు, బిసి, మైనార్టీ వర్గాల ప్రజలు (బాధితులు) ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని)కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత మూడున్నర సంవత్సరాల నుండి ఈ మండలంలో 'కిడ్నీ' సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేయకపోవడం, తిరువూరు ఎమ్మెల్యే గత 8 సంవత్సరాలకు పైగా ఎమ్మెల్యేగా ఉంటూ ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీపై ఈ కిడ్నీ సమస్యను నెట్టడం ఎమ్మెల్యే రాజకీయ అవివేకానికి నిదర్శనమని పలువురు ఎమ్మెల్యే తీరును తీవ్రంగా విమర్శించారు.

## సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం : విఎంసి కమిషనర్

విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 9,ప్రభాతవార్త: విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది,ఉపాధ్యాయులు,కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తామని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఈ నెల 4న మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన ప్రోగ్రెసివ్ ఫ్రంట్



ఘన విజయం సాధించిన పానెల్ సభ్యులు కమీషనర్‌ను కలిసిన దృశ్యం

ప్యానల్ అధ్యక్షులు తదితరులు శుక్రవారం మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు మొక్కను అందించారు. ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ప్యానల్ మ్యానిఫెస్టోను అమలు పర్చడంలో విఎంసి సహాయ సహకారాలందించాలని కోరారు. ఉద్యోగ,ఉపాధ్యాయ కార్మికులకు మంచి చేయడానికి ఎల్లప్పుడు ముందుంటామని ఈ సందర్భంగా కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుంజా అజయ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ గుర్రం ఆంజనేయులు,సెక్రటరీ తిరుమారెడ్డి బ్రహ్మారెడ్డి,అసిస్టెంట్ సెక్రటరీ సింహాద్రి మస్తాన్‌రావు,ఇతర డైరెక్టర్లు,వేజెండ్ల ప్రభావతి,భూపతి గోవిందరావు,గుంటక ప్రభాకరరెడ్డి,తోపుల శివ శంకర్,బచ్చు రాజేష్,తాడిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### తహశీల్దార్ శ్రీనివాసరావు ఆత్మహత్యకు కారకులైనవారిపై

## చర్యలు తీసుకోవాలి



విజయవాడ, డిసెంబరు 9, ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు జిల్లా పెద్ద బయలు తహశీల్దార్ శ్రీనివాసరావు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను కలుగచేస్తోంది. వారికి ప్రగాఢ నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ విఎస్ దివాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా ఇటీవల పాడేరులో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రాజెక్టు అధికారి దుర్భాషలాడి అవమానించారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి కారకులైన అధికారులను ప్రాసిక్యూట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతున్నాము. ఇటీవల రీసర్వే రెగ్యులర్ వర్క్‌తో పాటు అన్ని శాఖల పనులు రెవిన్యూ ఉద్యోగులపై పెట్టడంతో రెవిన్యూ ఉద్యోగులు తీవ్ర వత్తిడికి గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే సమీక్ష చేసి రీసర్వేకు సంబంధించి ప్రత్యేకంగా ఆఫీసు సబార్డినేటు నుండి డిప్యూటీ కలెక్టర్ వరకు రీసర్వే పోస్టులు ప్రత్యేకం క్రియేట్ చేసి అన్ని తరగతుల సిబ్బందికి పదోన్నతులు కల్పిచాలని కమిటీ డిమాండ్ చేసింది.

## ఎయిర్‌పోర్టు కారిడార్ పనులు వేగవంతం

విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 9,ప్రభాతవార్త: జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం ఎయిర్‌పోర్ట్ కారిడార్ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. రామవరప్పాడు రింగు నుండి గన్నవరం ఎయిర్‌పోర్ట్ వరకు చేపట్టిన పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ప్రస్తుతం రామవరప్పాడు రింగు వద్ద జరిగిన పనులను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన మొక్కలను చూసి కర్బ్‌వాల్‌ను ఒక అడుగు పైకి

### అధికారులకు విఎంసి కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

కట్టమని అధికారులను ఆదేశించారు. అనంతరం రాణీగారితోట రిటైనింగ్ వాల్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి అవసరమైతే యంత్రాలను,వర్కర్స్‌ను ఉపయోగించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర్,శానిటరీ ఇనస్పెక్టర్లు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### ఏపి ఓపెన్ టెన్త్, ఇంటర్ తత్కాల్‌కు 11దాకా గడువు

గుంటూరు విద్య, డిసెంబర్ 9, ప్రభాతవార్త : ఓపెన్ టెన్త్,ఇంటర్మీడియట్ తత్కాల్ ప్రవేశాల షెడ్యూల్‌ను ఏపి ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ కె.వి.శ్రీనివాసులురెడ్డి గురువారం విడుదల చేశారు.ఈ నెల 8నుంచి 11వ తేది వరకు అడ్మిషన్లు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారులు,ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారులను ఆదేశించారు.రిజిస్ట్రేషన్లను నిర్ధారించి ఫీజులు కట్టించుకోవాలని తెలిపారు.ఎస్ఎస్‌సి అభ్యర్థుల నుండి రూ.300లు,ఇంటర్మీడియట్ అభ్యర్థుల నుండి రూ.400లు చొప్పున ఫీజు వసూలు చేయాలని వెల్లడించారు.

### ఢిల్లీ మునిసిపల్ ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : అతిపెద్ద కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుందని బలమైన విపక్షమన్న విశ్వాసం ఏర్పడితే ఆదరించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ ఫలితాల ద్వారానే దేశప్రజలు సంకేతమిచ్చారని అవగాహన సంస్థ నిర్వహించిన విశ్లేషణ కార్యక్రమంలో పాల్గొన్న మేధావులు,విద్యావంతుల అభిప్రాయపడ్డారు. విశ్రాంత ప్రిన్సిపల్ ఎస్.రవిబాబు విద్యావేత్త చంద్రయ్య,న్యాయవాది హరి,ఆర్.వి.సింగరయ్య,వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.

## 'భవానీ'లకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు : సిపి

విజయవాడ క్రైం,డిసెంబరు 9,ప్రభాతవార్త: భవానీ మాల విరమణ చేసే భవానీ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూడాలని, అందరికీ అమ్మవారి దర్శనమయ్యే విధంగా చూడాలని విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా అధికారులను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీ నుండి 19 వరకు విజయవాడ నగరంలో జరుగబోతున్న భవానీ దీక్షా విరమణల సందర్భంగా హోమగుండాలు,మాల,ఇరుముడి విరమణ,ప్రసాదం కౌంటర్‌లు ఏర్పాటు చేసే ప్రదేశాలను,క్యూలైన్లను,మెట్లమార్గం,లిఫ్ట్‌మార్గం,నడకమార్గం,పార్కింగ్ ప్రదేశాలు,ఇతర ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తున్న భద్రత



ఏర్పాట్లను శుక్రవారం ఆయన పర్యవేక్షించి,అధికారులకు పలు సూచనలు,సలహాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు గిరి ప్రదక్షణ,హోమగుండాలు,మాల,ఇరుముడి విరమణ ప్రశాంత వాతావరణంలో చేసే విధంగా,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం ద్వారా ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం వహించకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని, భవానీ భక్తులందరూ ఆనందోత్సవాలతో శాంతి భద్రతల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారి మాల విరమణ చేసుకునే విధంగా ఏర్పాటు ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి కె.శ్రీనివాసరావు,ఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి,దేవస్థాన ఇఒ భ్రమరాంబ,పశ్చిమ ఏసిపి డాక్టర్ కె.హనుమంతరావు,ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు,ఆలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## 'డయల్ యువర్ కమీషనర్'కు 10 అర్జీలు

### చట్టపరిధిలో పరిష్కరించాలని సిపి ఆదేశం

విజయవాడ క్రైం,డిసెంబరు 9,ప్రభాతవార్త: ప్రతి శుక్రవారం ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి నిర్వహించే డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమంలో భాగంగా నేడు జరిగిన డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమంలో



పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ప్రజల నుండి 10 కాల్స్‌ను అందుకున్నారు. వీటిలో ట్రాఫిక్ సమస్యల గురించి,అసాంఘిక శక్తుల గురించి, కుటుంబ కలహాల గురించి, ఆర్థిక నేరాల గురించి,స్థలం తగాదాల గురించి తదితరాల గురించి 10 కాల్స్ చేయగా వాటిని రిసీవ్ చేసుకున్న ఆయన సంబంధిత పోలీస్ స్టేషన్ యస్‌హెచ్‌ఒలతో,ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.


**విజయవాడ నగరపాలక సంస్థ**
**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వర్క్స్ డివిజన్-4**

ఆర్.సి.వి.1-Đ122778/2022 తేది. 09-12-2022

**బహిరంగ - వేలం ప్రకటన**

భవానీ దీక్షలు విరమణ 2022 సందర్భముగా ది:15-12-2022 నుంచి ది: 21-12-2022 (7రోజులు) శ్రీ అమ్మవారి భవానీ భక్తులు విసర్జించిన ఎర్ర వస్త్రములు వచ్చినవి వచ్చినట్టుగా ప్రోగు చేసుకొని స్వంత పనివార్లతో తీసుకుని వెళ్ళుటకు **టెండరు షెడ్యూలు** కొరకు వెహికల్ డిపో కార్యాలయము నందు 09-12-2022 నుంచి 12-12-2022 వరకు ఏర్పాటుచేసిన టెండరు బాక్సు నందు ఉదయం గం.11-00ల నుంచి మధ్యాహ్నం 2 గం.ట వరకు మాత్రమే మీ సీల్డు టెండర్ కవర్స్‌ని టెండరు బాక్సులో వేయవలెను.

sd/-
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-IV


## దేశిరెడ్డి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలి

### ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్



బూరుగుగూడెం(చాట్రాయి)డిసెంబరు9,ప్రభాతవార్త: సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి పదవిని చేపట్టిన దేశిరెడ్డి రాఘవరెడ్డి మరిన్ని ఉన్నతమైన పదవులు అధికరోహించాలని ఏలూరు పార్లమెంట సభ్యులు కోటగిరి శ్రీధ ర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన చైర్మన్‌గా భాద్యతలు చేపట్టిన దేశిరెడ్డి రాఘవరెడ్డికి అభినందన సభ శుక్రవారం బూరుగుగూడెం గ్రామంలో ఏర్పాటు చేయగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్ని మాట్లాడుతూ పార్టీ గురించి కష్టపడిన వారికి ఎల్లప్పుడు పార్టీలో గుర్తింపు ఉంటుందని అది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మనస్తత్వమని కొనియాడారు. 55 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూ ఎన్నో పదవులు చేసిన దేశిరెడ్డి అభినందనీయుడని అన్నారు. నాడు కాంగ్రెస పార్టీలో తిరుగులేని నాయకుడిగా నేడు వైస్సార్ కాంగ్రెస్ పార్టీలోనూ ఎదురులేని నాయకుడిగా కొనసాగుతున్నారని అన్నారు. చాట్రాయి మండలంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎటువంటి గ్రూపు తగాయిదాలు లేకుండా ఏకత్రాటిపై నడుపుతున్నారని అందువల్లే పార్టీ మరింత బలంగా ఉందని చెప్పారు. రాజకీయాలలో తనకంటూ ప్రత్యేకత సాధించారని ఇటువంటి నాయకుడు దొరకటం చాట్రాయి మండల ప్రజలు చేసుకున్న అదృష్టమని ప్రశంసించారు. నూజివీడు శాసన సభ్యులు మేకా ప్రతాప అప్పారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ చాట్రాయి మండల టైగర దేశిరెడ్డి అన్నారు. చాట్రాయి మండలంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండటానికి దేశిరెడ్డి కృషి వెలకట్టలేనిదని చెప్పారు. జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి పథంలో పయనించటంతోపాటు సంక్షేమ బాటలో పయనిస్తోందని తెలుగుదేశం పార్టీ కంటున్న పగటి కలలు కల్లలుగానే మిగిలి పోతాయని ఆపార్టీ ఇవే చివరి ఎన్నికలని 2024 తర్వాత తెదెపా కనపడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కె.డి.సి.సి.బ్యాంకు చైర్మన్ తన్నీరు



నాగేశ్వరరావు,చింతపూడి మార్కెట్ కమిటీ చైర్మన్ జగ్గవరపు జానికిరెడ్డి,జడ్.పి.టి.సి. చెలికాని అనూష, సహకార సంఘ అధ్యక్షులు చెలికాని సత్యధర్మారావు, కారంగుల శ్రీనివాసరావు, దామెర ప్రసాద్‌బాబు, పుచ్చకాయల సుబ్బారెడ్డి, పర్సా చెన్నారావు,పర్సా సత్యనారాయణ,ఒబిళ్లనేని సరోజిని, చీకటి శ్రీనివాసరావు,ఉప్పాల శోభన్‌బాబు, మాదల నర్సింహారావు, పుచ్చకాయల అప్పిరెడ్డి, మిద్దె బాలకృష్ణ, మిద్దె శివాజీ పాల్గొనగా ప్రజలు భారీగా తరలివచ్చారు.

## గ్రామాల్లో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి'

### -తెదేపా నేతల విస్తృత పర్యటన

ఎ కొండూరు, డిసెంబరు 9, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం వల్లంపట్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శావల దేవదత్, మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపిపి వాసం మునియ్య పార్టీ శ్రేణులతో కలిసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ సైకో జగన్ పాలన మాకొద్దు సైకిల్ పాలన రావాలి అంటూ సిఎం జగన్ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి శూన్యమని, అప్పులతో రాష్ట్రాన్ని ముంచేసి ప్రజలపై, అన్ని వర్గాల ప్రజలపై భారాలు మోపుతూ సంక్షేమం పేరుతో మోసం చేస్తున్నాడని, రాష్ట్ర ప్రజలకు, మహిళలకు, యువతకు ఇదేం ఖర్మ అని వీరు ఆక్షేపించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదని, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాలేదని, అమరావతి ఏకైక రాజదాని నిర్మాణం చేయకుండా, మూడు రాజదానుల పేరుతో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజలను మభ్యపెడుతూ కాలక్షేపం చేస్తున్న ఈ సిఎం మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ అంటున్నారని, వల్లంపట్ల గ్రామంలో జగన్ పరిపాలన వద్దని, ఈ ఖర్మ మాకొద్దని తండా గిరిజనులు నినదించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల దేవిడ్‌రాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ అజ్మీరా ప్రసాద్ నాయక్, శ్రీకాకుళపు శ్రీను, గద్దల రామకృష్ణ, బొల్లెపోగు రామారావు, లాకావాతు రాము, భూక్యా కృష్ణ, లాకావతు అంజిబాబు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


**కెనరా బ్యాంక్ Canara Bank**
**ఉయ్యూరు బ్రాంచ్ (13741)**
ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
☎ 08676-233030, 9491309297

**సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002 ) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ జార్జ్ ముల్లర్** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 20,78,971.49/- (అక్షరాల ఇరవై లక్షల డెబ్బై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్క రూపాయలు మరియు నలభై తొమ్మిది పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేదీ **30.07.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది** (ఈ నోటీసు వార్త మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో తేది.30.08.2022న ప్రచురించడమైనది).

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **05-12-2022 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, ఉయ్యూరు** బ్రాంచ్ వారికి తేది. 03.12.2022 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.20,73,672.33/-+** వడ్డీ, ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**తనఖాపెట్టిన ఆస్తి వివరములు**

కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్-రిజిస్ట్రీ, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయితీ ఏరియా, ఉయ్యూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 1040, సమీప డోర్ నెం. 11-124, మొత్తం 1066 చ॥గ॥ లేదా 891.17 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలంలో అవిభాజ్యపు ఉమ్మడి వాటా 44.37 చ॥గ॥. **హద్దులు:** తూర్పు: పంచాయితీ రోడ్డు స్థలం, దక్షిణం: కొల్లివర సోమశేఖరం యొక్క స్థలం, పడమర: యలమంచిలి చలమయ్య స్థలం, ఉత్తరం: వేమూరి జనార్దనరావు యొక్క స్థలం. పైన తెలిపిన మొత్తం స్థలంలో "శ్రీ షిర్డీ సాయి రెసిడెన్సీ", 3వ అంతస్తు నందు ప్లింత్ ఏరియా 888 చ॥అ॥ కలిగి అసంపూర్తి నిర్మాణంలోనున్న **ఫ్లాట్ నెం. 401** అన్ని సౌకర్యాలతో. హద్దులు: తూర్పు: వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 402.

తేది: 05-12-2022, ప్రదేశం: ఉయ్యూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## జితేంద్రకు రూ.10 వేలు ఆర్థిక సహాయం

**కొల్లిపర,డిసెంబరు 9 ప్రభాతవార్త:** ముఖ్యమంతి జగన్మోహన్‌రెడ్డి సతీమణి భారతీదేవి పుట్టిన రోజు పురస్కరిం చుకుని తెనాలి పట్టణ వైసీపీ మహిళా అధ్యక్షు రాలు బూరెల నాంచా రమ్మ శుక్రవారం మండల పరిధిలోని చక్రాయ పాలెం గ్రామానికి చెందిన విద్యార్థి చందు జితేంద్రకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## నిరుపేదలకు 90 రోజుల్లో ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

**బాపట్ల,డిసెంబర్9,ప్రభాతవార్త:**

నిరుపేదలకు 90 రోజుల్లో ఇంటి పట్టాలు మంజూరు చేసే విధంగా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని స్ప oదన సమావేశపు మందిరంలో శుక్రవారం రెవిన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతను గురి ్తంచి నిరుపేదలకు నివాసం కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 1995 దరఖాస్తులు పెండ్డింగ్‌లు ఉండటం పై అమె అసహనం వ్యక్తం చేశారు.భూమి ఉన్నప్పటికి పేదలకు ఇంటి స్థలం ఎందుకు కేటాయించటం లేదని అమె అగ్రహం వ్యక్తం చేశారు. బాపట్లలో చెపట్టన భూముల రీ సర్వే ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చూడాలన్నారు.భూ హక్కు పత్రాలు జారీలో ఎటువంటి జాప్యం ఉండకూడదన్నారు.వివిధ అంశాలలో పురోగతి లేకపోవడం పై అధికారులు పనిచేయకుండా తమాషాలు చేస్తున్నారా అన్ని అవేశం వ్యక్తం చేశారు.రూ.1.96 కోట్లు నిధులు సర్వే కోసం విడుదల అయినప్పటికి వినియోగించక పోవడం పై అసహనం వ్యక్తం చేశారు.గ్రామ స్థాయిలో భూ హక్కు పత్రాల పంపిణి జయప్రధం చేయాలన్నారు.భూమి భదలాయింపులపై 1643 అర్జీలు పెండ్డింగ్‌లో ఉండటం సరికాదన్నారు.



**సమావేశంలో మాట్లాడుతున్నజిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**

ఓటర్ల సవరణ కోసం ప్రజల నుంచి 29082 దరఖాస్తులు రాగా నేటికి 17వేల ధరఖాస్తులు పెండ్డింగ్‌లో ఉండటం పై అమె అగ్రహం వ్యక్తం చేశారు. పెడ్డింగ్‌లో ఉన్న ధరఖాస్తులను తక్షణమే విచారించాలన్నారు.జిల్లాలో మృతి చెందిన 33478 మంది ఓటర్ల జాబితానుంచి తోలగించే అంశం పై విచారణ చేయాలన్నారు.వేమూరు,రేపల్లె నియోజకవర్గంలోని తహశీల్దార్ల పనితీరు సరిగా లేదన్నారు.ఎన్నికలకు సంబందించి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగాలు పోతాయన్నారు.భూముల రీ సర్వేలో హొద్దురాళ్ల వేసే ప్రక్రియ ఆశాజనకంగా లేదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు 277 గ్రామాల్లో డ్రోన్‌ద్వారా భూముల చిత్రీకరణ సాగుతుందన్నారు. ఇప్పటికే 82 గ్రామాల్లో డ్రోన్ ప్రక్రియ ముగింసిందన్నారు.భూ హక్కు పత్రాలు 829 సిద్దం కాగా కేవలం 322 మందికే ఈకేవైసి పూర్తి చేయడంజరిగిందన్నారు.జాతీయ రహదారుల నిర్మాణానికి భూ సేకరణ సత్వరమే చెపట్టాలన్నారు9. విద్యాదీవెన కింద ఆర్హులైన విద్యార్థులందరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. పంట కోత ముగిస్తున్నందున గ్రామాలో నీటి పన్ను వసూళ్ళ పై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సమాశంలో డిఆర్‌వో కె.లక్ష్మిశివజ్యోతి,ఆర్‌డివోలు కె.రవీందర్,పి సరోజిని.పార్ధసారది ,తదితరులు పాల్గొన్నారు.

## నేరాల,మోసాలు పై విద్యార్థినులు అవగాహన కల్గి ఉండాలి

**బాపట్లరూరల్,డిసెంబర్9,ప్రభాతవార్త:** సమాజంలో జరుగుతున్ననేరాల,మోసాలు పై విద్యార్థినులు అవగాహన కల్గి ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం గ్రామ,వార్డు సచివాలయ మహిళా పోలీసులు ప్రస్తుతం జరుగుతున్న నేరాల గురించి సులభంగా అవగాహన కల్పించే విదంగా రూపోందించిన పుస్తకాన్ని జిల్లా ఎస్పీ అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బాపట్ల జిల్లా ఎర్పడినప్పటి నుంచి జిల్లా ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను క్షుణంగా పరిశీలించటం జరిగిందన్నారు.వీటిని అధిగమించెందుకు ప్రజలకు సైబర్ నేరాలు,మోసాల గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడానికి పుస్తక o రూపంలో ప్రజల కు సేవ చేసెందుకు ఈ పుస్తకాన్ని అవిష్కరించడం జరిగిందన్నారు.పుస్తకంలో రోడ్డు భద్రత అవగాహన గురించి ,దిశ యాప్ గురించి ,మోబైల్ యాప్‌ల ద్వారా జరిగే మోసాల గురించి,గుడ్‌టచ్,బ్యాడ్ టచ్‌ల గురించి,బాల్య వివాహాల చట్టం గురించి,గృహ హింస,ఫోక్స్ చట్టాల గురించి,ప్రైజ్‌మని వచ్చిందంటూ చేసే సైబర్ నేరాల గురించి క్రెడిట్‌కార్డు అఫర్‌లు చూపించే మోసాల గురించి,ఫెక్ జాబ్ అఫర్‌ల గురించిన మోసాల గురించి సైబర్ నేరస్తులు నీలి చిత్రాల ద్వారా ప్రజలను మోసంచేసే వధానాల గురించి,వాట్సప్ చాటింగ్ ద్వారా జరిగే మోసాల గురించి,ఓటిపి మోసాల గురించి,నాటు సారా తాగటం ద్వారా జరిగే నష్టాల గురించి సైబర్ నేరాల గురించి,తదితర అంశాల గురించి ఈ పుస్తకంలో విపులంగా వ్రాయటం జరిగిందన్నారు.ప్రతి బాధిత మహిళ ఈ పుస్తకం చదివితే వారికి ఎటువంటి సహాయం పోందాలో ఈ పుస్తకంలో పోందు పర్చటం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరూ పుస్తకాన్ని చదువకుని సైబర్ నేరాల పట్ల అవగాహన కల్గి విజ ్రత కల్గి ఉండాలన్నారు.జిల్లాలోని ప్రతి కళాశాల ,పాఠశాల ,గ్రంధాలయాల్లో,అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ పుస్తకం అందుబాటులో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎస్పీ పి.మహేష్,డిసిఆర్‌బి డిఎస్‌పి జి.లక్ష్మయ్య,ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్,సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ మురళీ కృష్ణ,మహిళా సిబ్బ oది,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో జగనన్న స్వచ్ఛసంకల్ప కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలి

**బాపట్ల, డిసెంబర్9, ప్రభాతవార్త:**

గ్రామాల్లో జగనన్న స్వచ్ఛసంకల్ప కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారుకు సూచించారు. స్థానిక జిల్ల కలెక్టర్ కార్యాలయంలోని స్పందన మందిరంలో ఎంపిడివోలు,ఈవోపిఆర్‌డదిలతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గ్రామాల్లో వీది విద్యుత్ దీపాల సర్వే సమర్ధవంతంగా చెపట్టాలన్నారు.ఏ ప్రాంతాల్లో వీది దీపాలు లేకుండా ఉన్నాయో వాటిని సర్వేలో గురి ్తంచాలన్నారు.ఏ గ్రామం కూడా అందకారంలో ఉండరాదన్నారు.గ్రామాలు పరిశుభ్రంగా సుందరీకరణంతో అభివృద్ధి చేయాలన్నారు.చెత్త సంపద కేంద్రాల ని ర్మా ణ ం , ని ర్వ హ ణ పై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. క్లాప్ మిత్రలకు వేతనాలు సకాలంలో అందించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే పిర్యాదుల పై అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రజలకు ప్రయోజనం కల్పించే మంచి సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.స్వామిత్ర సర్వే పక్కాగా చెపట్టాలన్నారు.ప్రభుత్వం ప్రాధాన్యతను గుర్తించి అధికారులు చిత్తశుద్దితో పనిచేయాలన్నారు.పంచాయితీల అర్థిక వనరుల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని పనిచేయాలన్నారు. పంచాయితీలలో అనధికార లేఅవుట్‌లకు చట్ట భద్రత కల్పించే అంశం పై అధికారుల చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.స్వామిత్వ సర్వే సజావుగా సాగటానికి చర్యలు తీసుకోవాలన్నారు. దీనికోసం హొద్దులు నిర్ణయించే అంశాలలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. గ్రామాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమావేశంలో డిపిఓ వై శంకర్‌నాయక్,ఎంపిడివోలు,ఈవోపిఆర్‌డిలు,తదితరులు పాల్గొన్నారు



**సమావేశంలో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ విజయకష్ణన్**

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే శివకుమార్

**తెనాలి, డిసెంబర్ 9, ప్రభాత వార్త :** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన సభా వేదికపై నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగింది. వైసిపి సీనియర్ నాయకులు మర్రి రాజశేఖర్ పాలక వర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షత వహించిన ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం గతంలో ఎన్నడూ కనివీని ఎరుగని రీతిలో పని చేస్తుందన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం రైతు భరోసా పథకం ద్వారా ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. అలాగే ప్రతి గ్రామంలోను రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని, విత్తనం నుంచి పంట దిగుబడి, పంట కొనుగోలు వరకు రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు సేవలు అందుతున్నాయన్నారు. నూతన పాలక వర్గం యార్డు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వైసిపి ప్రభుత్వం రైతు సంక్షేమం కోరి సంస్కరణలు చేపట్టిందన్నారు. ఈ క్రాప్ నమోదుకు రైతులను పూర్తి స్థాయిలో ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వానిక అండగా నిలవాలన్నారు. ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. తెనాలి ఎఎంసి నూతన పాలక వర్గం ఇదే := వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గంలో నియోజకవర్గంలోని తెనాలి, కొల్లిపర, మండలాలకు ప్రాధాన్యత కల్పించారు. ఛైర్‌పర్సన్‌గా కొల్లిపర మండలానికి చెందిన అవుతు సీత, వైస్ ఛైర్మన్‌గా తెనాలికి చెందిన వంపుగళ్ళ కృష్ణ, సభ్యులుగా రేవుపూడి జోత్స్న, భట్టిప్రోలు వెంకటలక్ష్మీ, పూరుబండి ఆదిలక్ష్మీ, రావి ప్రశాంతి, బాలరాజు నాగమణి, ధరణికోట నాగమల్లేశ్వరి, మాలౌతు బిక్షాలునాయక్, ఎల్లావుల వి.వి.మోహన్‌రావు, అబ్దుల్ ఖాదర్ జిలాని, తులాబందుల కోటేశ్వరరావు, గాజుల తులసి భగవాన్‌లు, అచ్యుత సాంబశివరావు, తాడపర్తి హరిప్రసాద్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, ఎడిఎ వెంకటేశ్వర్లు, ఎఓ జి.ప్రేమ్‌సాగర్, యార్డు కార్యదర్శి సుబ్బారావు, ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, జడ్‌పిటిసి పిల్లి ఉమాప్రణతి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌విఆర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

**తెనాలి, డిసెంబర్ 9, ప్రభాత వార్త :** స్థానిక వివిఎస్‌ఆర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిధులుగా హాజరైన కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, కాలేజీ సీఇవో ఎన్.భాస్కర్, వివిఎస్ఆర్ డిగ్రీ కాలేజీ, ప్రిన్సిపల్ వి.రమేష్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్యను అందించే ఉద్దేశ్యంతో కళాశాల స్థాపన జరిగిందని, విద్యార్థులు మరింత నైపుణ్యాలతో సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉన్నత శిఖరాలను ఎదగాలని వారు కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.





## అబద్దాల కోరు, మోసగాడు చంద్రబాబే

### - నరేంద్రకు సంగం డెయిరీ ఇచ్చావ్! పొన్నూరు ప్రజలకు ఏమిచ్చావ్!!

**పొన్నూరు, డిసెంబర్ 9,ప్రభాతవార్త:** రాష్ట్రానికి మోసగాడు...అబద్దాల కోరు చంద్రబాబునాయుడు అని, మళ్ళీ రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు తిరుగుతున్నాడని...ఇలాంటి మోసగాడిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. గురువారం జరిగిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యలపై విరుచుకుపడ్డారు. అందుకు ప్రతిగా ఎమ్మెల్యే కిలారి శుక్రవారం జరిగిన పలు కార్యక్రమాల్లో చంద్రబాబునాయుడు, దూళిపాళ్ళ నరేంద్రపై నిప్పులు చెరిగారు. పొన్నూరు అభివృద్ధిపై మాట్లాడు నైతికత చంద్రబాబుకు, నరేంద్రకు లేదన్నారు. పొన్నూరు అభివృద్ధి చంద్రబాబునాయుడు ఏం చేశారో చెప్పాలన్నారు. 25సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహించిన నరేంద్రకుమార్ పొన్నూరుకు ఏం చేశారో ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసన్నారు. చంద్రబాబునాయుడు నరేంద్రకు సంగం డెయిరీ ఇచ్చాడని, పొన్నూరు ప్రజలకు ఏమి ఇచ్చాడని ప్రశ్నించారు. మట్టి, గ్రావెల్, ఇసుక మాఫియాకు అడ్డా నరేంద్రకుమార్, సురేంద్రలనేనన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రేషన్ మాఫియా ఎవరి కనుసన్నల్లో జరిగింది..? నరేంద్ర కనుసన్నల్లో కాదా..? బర్నబాస్ హత్యకేసులో నిందితుడు కుర్రా శ్రీనివాస్ నరేంద్రకుమార్ శిష్యుడు కాదా? అని ప్రశ్నించారు. జగన్మోహనరెడ్డి హయాంలో అభివృద్ధి జరిగిందో, చంద్రబాబునాయుడు హయాంలో అభివృద్ధి జరిగిందో చర్చిద్దాం చర్చకు సిద్దమా..? అని ఎమ్మెల్యే కిలారి సవాల్ విసిరారు. చంద్రబాబునాయుడు కూడా పొనూ న్నరులోనే ఉన్నాడని, ఐలాండ్ సెంటర్‌కు వస్తే ఎవరి చిట్టా ఎవరి వద్ద ఉందో తేలుతుందన్నారు. నా చిట్టా నీ దగ్గర ఉంటే నీ చిట్టా రాష్ట్ర ప్రజలందరి వద్ద ఉందన్నారు. నరేంద్రకుమార్ చిట్టా నియోజకవర్గ ప్రజల వద్ద ఉందని హెచ్చరించారు. ముస్లింలకు టిడిపి హయాంలో ఏమైనా గుర్తింపు ఇచ్చారా?.అని ప్రశ్నించారు. ముస్లింలకు గుర్తింపు ఇచ్చిన ఘనత జగన్మోహనరెడ్డిదేనన్నారు. దివంగత షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ షేక్ యాసిన్ తనయుడు షేక్ సైపుల్లాకు మైనార్టీ కమీషన్ సభ్యుడిగా ఇచ్చిన ఘనత జగన్‌దేనన్నారు. టిడిపి హయాంలో ఒక మంత్రి పదవి అయినా ఇచ్చారా? అని నిలదీశారు. టిడిపి హయాంలో ఒక బస్ షెల్టర్ నిర్మాణం చేశారా..?ఒక్క వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారా..? రోడ్డు వైడింగ్ పనులు ఏమయ్యాయి...అని ప్రశ్నించారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించే ఘనత తమదని ఎమ్మెల్యే కిలారి హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే చిట్టినేని వెంకట్రావు ఒక్కసారి ఎమ్మెల్యేగా ఉంటేనే నియోజకవర్గ ప్రజలందరూ గుర్తుండిపోయేలా వందెకరాల చెరువు, అందులో రక్షిత మంచినీటి సౌకర్యాన్ని కల్పించి శాశి ్వతుడిగా నిలిచారని, నరేంద్ర నీవు 25సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్నావు.. నీవు ఏం చేశావయ్యా....అని ప్రశ్నించారు. టిడిపికిగానీ, చంద్రబాబుకు కానీ, నరేంద్రకుమార్‌కు కానీ పొన్నూరు అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. నీరు-చెట్టు కార్యక్రమంలో మట్టి అమ్ముకొని సంపాదించింది ఎవరో అందరికీ తెలుసన్నారు. ఇన్ని తప్పులు, ఇంత అవినీతి మీ వద్ద పెట్టుకొని మాపై విమర్శలు చేస్తారా..? మీరు మాట్లాడే మాటలు గురువింద సామెతలుగా ఉన్నాయని ఎమ్మెల్యే కిలారి ఘాటుగా ఫైర్ అయ్యారు. సమావేశంలో ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య, సర్పంచి భవనం వంశీరెడ్డి, ఎంపిటీసి నాగరాజు, నాయకులు లంకపోతు పిచ్చిరెడ్డి, వట్టిప్రోలు రంగారావు, అంబటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



**సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, నాయకులు**

## మేలు చేసే ప్రభుత్వానికి ప్రజల మద్దతు తెలపాలి

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, డిసెంబర్ 9,ప్రభాతవార్త:** మేలు చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ప్రజలపై ఉందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధి గురించి వివరించారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఆయన శ్రమకు లబ్ధి పొందిన ప్రజానీకం మొత్తం ఆశీస్సులు అందించాలన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. మేనిఫెస్టోలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు.అయితే జగన్మోహనరెడ్డి మాత్రం ఇచ్చిన మాట ప్రకారం అన్ని వాగ్దానాలను అమలు చేసి, మేలు జరిగిందంటేనే మళ్ళీ తనను ఆశీర్వదించండి అంటూ ముందుకు వెళ్తున్నారన్నారు. మేలు చేసే ముఖ్యమంత్రిని ప్రజలు ఎప్పుడూ మరువకూడదన్నారు. గత టిడిపి పాలకులు గ్రామాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రజా సొమ్మును దోచుకొని పంచుకొన్నారన్నారు. జగన్మోహనరెడ్డి పథకాలన్నీ పాదర్శరకత, విశ్వసనీయతను కలిగి ఉన్నాయన్నారు. పాలను ప్రజలకు చేరువ చేసిన ఘనత జగన్‌దేనన్నారు. నియోజకవర్గాన్ని ఒక మోడల్‌గా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కిలారి చెప్పారు. ప్రజల అండదండలు ఉన్నంతవరకు నిరంతరం ప్రజాసేవలోనే తరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, ఎంపిటిసి సభ్యుడు అంబటి రాఘవయ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నాడు-నేడు పనుల్లో వేగం పెంచాలి

### - మండల విద్యాశాఖాధికారి శోభాచంద్

**పొన్నూరు, డిసెంబర్ 9,ప్రభాతవార్త:** నాడు-నేడు రెండవ విడత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. మండల పరిధిలోని మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పనుల్లో భాగంగా ముందు టాయిలెట్ల పని పూర్తి చేయాలన్నారు. వరండాలో గ్రానైట్ వేయకుండా నిలిచిపోయిన పనులను తక్షణమే పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలకు సంబంధించిన పలు అంశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం ఉందా..?లేదా..? అని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రుచి, శుచిగా ఆహారపదార్థాలను తయారు చేసి విద్యార్థులకు అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. ఎంఈఓ వెంట ప్రధానోపాధ్యాయురాలు గోగినేని సుమతి తదితరులున్నారు.



## ఘనంగా రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడు జన్మదిన వేడుకలు

**పొన్నూరు, డిసెంబర్ 9,ప్రభాతవార్త:** దివంగత రాష్ట్ర షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ షేక్ యాసిన్ తనయుడు షేక్ సైపుల్లా జన్మదిన వేడుకలు కార్యకర్తలు, నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా, అంగరంగ వైభవంగా జరిగాయి. ఐలాండ్ సెంటర్‌లోని యాసిన్ ప్లాజా వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై వేడుకలను కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున నిర్వహించారు. పెద్ద ఎత్తున క్రాకర్స్‌ను కాల్చి, పెద్ద ఎత్తున పుష్పాలను చల్లుతూ, పూల దండలతో, బొకేలతో ముంచెత్తారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాల్గొని సైపుల్లాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్న వయసులోనే జగన్మోహనరెడ్డి దృష్టిని ఆకర్షించావని భవిష్యత్‌లో మరింత ఉన్నత పదవులు అలంకరిస్తావని ఆకాంక్షించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. భారీ కేక్‌నుకట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), ఎస్ఎం బాషా, కొలిపర్తి సురేష్, న్యాయవాది బొనిగల రాజారావు, వైకాపా జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ మస్తాన్, షేక్ కరీముల్లా, మొల్లా నసరుద్దీన్‌బాషా, షేక్ అబ్దుల్ రెహమాన్, పఠాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్, షేక్ హుస్సేన్, షేక్ సిలార్‌బాషా, పఠాన్ లాల్‌ఖాన్, షేక్ మొహిద్దీన్, సయ్యద్ జిలాని, పఠాన్ జమాల్‌ఖాన్, షేక్ నాగూర్‌బాషా, ఎండి కుతుబుద్దీన్ ఖాన్, షేక్ ముస్తాక్, షేక్ అబ్దుల్ ఖుద్దూస్, డాక్టర్ నూరుల్‌హుదా తదితరులున్నారు.





## ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో లక్ష్మీ సునీతకు సత్కారం

**తెనాలి, డిసెంబర్ 9, ప్రభాత వార్త :** ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో శుక్రవారం ప్రముఖ సంగీత విద్వాంసులు వఝుల లక్ష్మీసునీతను శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. నిర్వహించిన వారిలో తెలుగు దేశం పార్టీ నాయకి మణులు బి.లక్ష్మీకుమారి, ఎస్.ఎల్. అలేఖ్య, మాజేటి దుర్గ శిరీష, బి.ధనలక్ష్మీ, ఏ.లక్ష్మీకుమారిలు సత్కరించగా ఇంకా ఈ సత్కార కార్యక్రమంలో పి.పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, డి.భవాని, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, నారాయణ, భాస్కర్, ఎస్.సాంబశివరావు, శ్రావణ్, హరిత, మనీషా, నాగలక్ష్మీ, భాగ్యలక్ష్మీ, పవన్, రవిశంకర్, వేణు, రాజశేఖర్, ఎన్.శ్రీనివాస్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నా క్యాంటీన్లో ఆలపాటి అన్నదానం

**తెనాలి, డిసెంబర్ 9, ప్రభాత వార్త :** శుక్రవారం అన్నా క్యాంటిన్ 1,2రెండు చోట్ల, కాట్రగడ్డ సుధాకర్ జ్ఞాపకార్ధం వారి సోదరుడు కాట్రగడ్డ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ పేదలకు సహకరించే గుణం కలిగిన మంచి వ్యక్తి సుధాకర్ అఅన్నారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టేందుకు ఇటువంటి దాతలు ముందుకు రావాలని, ఎవరికి వారు తమకు ఎందుకలే అని మొదలకుండా ఊరుకుంటే, మానవీయ వ్యవస్థలో ఆకలితో ఉన్నవారు పస్తుల జీవనాలతో కన్నీరు పెట్టుకుంటారని, అన్నారు. మానవత్వం కలిగిన మహనీయులు ఇంకా ముందుకు రావాలని ఇలాంటి కార్యక్రమాల ద్వారా దైవ ఆశీర్వాదాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాసరావు, పెమ్మసాని వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, జొన్నాదుల మహేష్, కేసన కోటేశ్వరరావు, కౌన్సిలర్ బ్రహ్మం, మాజీ కౌన్సిలర్ మాధాల కోటేశ్వరరావు, ఈదర పూర్ణచంద్, రమేష్, సుంకర హరికృష్ణ, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ సమయపురి పార్వతీదేవి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేకపూజలు

**చిలకలూరిపేట, డిసెంబర్9, ప్రభాతవార్త:** పట్టణంలో 27వ వార్డులో వేంచేసియున్న శ్రీ సమయపురి పార్వతీదేవి అమ్మవారి దేవస్థానంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. దేవస్థానం 21వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగామాజీమంత్రి ప్రత్తిపాటి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పార్వతీదేవి అమ్మ



వారిని వేడుకున్నారు. అనంతరం భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. తదుపరి మాజీ కౌన్సిలర్ వెంకాయమ్మను, ఆమె భర్త నల్లమోతు బుజ్జిమేస్రీని ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యస్‌యస్ సుభాని, నాదెండ్లమండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట రూరల్ మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు మనోహర్, వార్డు అధ్యక్షుడు కాలేషా, పలువురు వార్డు నాయకులు పాల్గొన్నారు.

## 2024 సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీదే విజయం

**: జనసేన జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్**

**చిలకలూరిపేట, డిసెంబర్9, ప్రభాతవార్త:** 2024 సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ విజయదుంధుబి మ్రోగిస్తుందని జనసేన జిల్లా కార్యదర్శి తోట రాజరమేష్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఫెయిల్యూర్ పొలిటీషియన్ కాదని అన్నారు. బీసి గర్జన సభలో మంత్రి విడదల రజిని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా




ఆయన మాటా ్ల డుతూ వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేశారని, ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చాక ఆ హామీలను నెర వేర్చడంలో విఫలం అయ్యారన్నారు. మధ్యపాన నిషేదం అమలుచేస్తానని చెప్పి మద్యం అధికరేట్లకు విక్రయిస్తూ ప్రజల సొము ్మను దోచుకుంటున్నారని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారన్నారు. భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడటానికి కారణం మీ పార్టీ కాదా అని అన్నారు. ఎన్నికలలో డబ్బు, మందు పంచకుండా వైసిపి పార్టీ సిద్ధమా అని ప్రశ్నించారు. ఎస్‌సి, ఎస్‌టి, బీసీ నిధులు ప్రక్కదారి పట్టించడం నిజం కాదా అని ప్రశ్నించారు. వైసిపి అసమర్ద పరిపాలన వలన ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తన సొంత నిధులు వెచ్చించి కుటుంబానికి లక్ష రూపాయిలు ఇచ్చి అదు కున్న నిజమైన నాయకుడు పవన్‌కళ్యాణ్ అని ప్రసంసించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని, విజయాన్ని ఎవరూ అప లేరు అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చిలకలూరిపేట మండల అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌భాష, లీగల్‌సెల్ తోట రామాంజనేయులు, పట్టణ నాయకులు మునీర్‌హసన్, లీలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జనసేన పార్టీ నాయకులు

**చిలకలూరిపేట, డిసెంబర్9, ప్రభాతవార్త:** పట్టణంలోని చీరాలరోడ్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం జనసేన పార్టీ నాయకులు సందర్శించారు. జనసేన పార్టీ నాయకుడు పెంటేల బాలాజీ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రిని, పరిసర ప్రాంతాలను నాయకులు పరిశీలించారు. ఆసుప త్రిలో చికిత్స పొందు తున్న రోగులను పరామర్శించి వారి యోగక్షేమా లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొంతమంది రోగులు



ఆసుపత్రి ప్రాంతంలో పాములు తిరుగుతున్నాయని, ఆహారాన్ని సరిగా అందించటంలేదని బాలాజీ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే వైద్యం పొందుతున్న జనసేన నాయకులు ముద్దా యోబు గారి తండ్రి ఆరోగ్యం గురించి ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ప్రశాంతితో మాట్లాడి, మెరుగైన వైద్యం అందించవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఆసుపత్రిలో పరిసర ప్రాంతా లను పాములు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డాక్టర్ల సంఖ్యకు తగిన నర్సులను వెంటనే నియమించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రోగ్రామ్స్ కమిటి సభ్యులు అచ్చుకోల ఎల్‌బి నాయుడు, పట్ణ నాయకులు అచ్చుకోల అరుణ్, గోవిందు, గణేష్, పగడాల వెంకటే శ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోటరిక్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో జయహో అల్లూరి కార్యక్రమం

**చిలకలూరిపేట, డిసెంబర్9, ప్రభాతవార్త:** రోటరీక్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పట్టణంలోని నారాయణ జూనియర్ కాలేజీలో జయహో అల్లూరి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు త్యాగ నిరతిని,



పోరాటపటిమ, దేశభక్తి గురించి విశ్రాంత ప్రిన్సిపల్ మరియు చరిత్ర ఉపన్యాసకులు తోటకూరు వెంకటనారాయణ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, నారాయణ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ప్రవాస్‌యోజన కార్యక్రమం

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్9, ప్రభాతవార్త:** పట్టణంలోని బిజెపి కార్యలయంలో ప్రవాస్‌యోజన కార్యక్రమం నిర్వహించారు. చిలకలూరిపేట నియోజకవర్గ కన్వీనర్‌తాటిపర్తి జయరామిరెడ్డి ఆధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ టి జయరామిరెడ్డి మాట్లాడుతూ 2024లో



విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చి భారతీయ జనతాపార్టీని అదికారంలోకి తీసుకువచ్చే దిశగా పనిచేయాలని కార్యకర్తలకు తెలిపారు. అనంతరం డిసెంబరు 11, 12, 13వ తేదీన జరిగే కార్యక్రమాల వివరాలను నాయకులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, దడబడ పుల్లయ్య, కామినేని హనుమంతరావు, కట్టా రామారావు, బి సీతాదేవి, పోపూరి సుబ్బారావు, గురుస్వామి, దండా వెంకట శ్రీనివాసకుమార్, ఎస్‌కె అల్లాభక్షు, పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం

**చిలకలూరిపేట, డిసెంబర్9, ప్రభాతవార్త:** పట్టణంలో తహసిల్దార్, సబ్‌రిజిస్టార్, మున్సిపల్ ప్రభుత్వ కార్యాలయాలలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం పురస్కరించుకొని అవినీతి నిర్మూలన మరియు వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది అవినీతికి వ్యతిరేకంగా పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిలా ్దర్ జి సుజాత పౌరుల సమగ్రత ప్రతిజ్ఞ కార్యాలయ సిబ ్బంది చేత చేయించారు. అదేవిధంగా సబ్‌రిజిస్టార్ కార్యాలయంలో సబ్‌రిజిస్టార్ కె శ్రీనివాసరావు కార్యాలయ సిబ్బందిచేత ప్రతిజ్ఞ చేయించారు. పురపాలక సంఘంలో



మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌నందు కమీషనర్ చుక ్కల గోవిందరావు మున్సిపల్ సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ లంచం తీసుకోవడం, ఇవ్వడం రెండు నేరమేనని, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక ్కరూ కృషి చేయాలని ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అవినీతి నిర్మూలన సంఘం, మరియు వినియోగదారులు పరిరక్షణ కమిటి పల్నాడు జిల్లా అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, వైయస్‌ఆర్‌సిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్ తదితరులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## త్రికోటేశ్వరస్వామి ఆలయంలో ఆరుద్రోత్సవం

**నరసరావుపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఆరుద్రోత్సవం ఘనంగా జరిగింది. మహన్యాస పూర్వక మహారుద్రాభిషేకాలు నిర్వహించారు. దేవస్థానం కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి ఆధ్వర్యంలో స్వామివారికి ఆవు పాలు, ఆవు నెయ్యి, పెరుగు, పంచదార, సుగంధద్రవ్యాలు, పసుపు, కుంకుమ, గంధం, తైలం, వివిధ రకాల పూలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అదే విధంగా మాల విరమణ చేసిన భక్తులకు అన్నసంతర్పణ చేశారు. ఈ



కార్యక్రమానికి తాళ్ళ కోటిరెడ్డి, శీలం కోటిరెడ్డి, అల్లు రమేష్‌లు ఆర్థిక సహకారం అందించారు.

## రొంపిచర్ల మండలంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటన

**రొంపిచర్ల డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. మాచవరం గ్రామంలో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వందవ రోజుకు గడపగడపకు కార్యక్రమం చేరడంతో కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమం జరుగుతున్నాయ న్నారు. ఎన్నికలకు రెండేళ్ళ ముందుగానే చేసిన మంచిని చెప్పి ప్రతి ఇంటిలో ఇతర సమస్యలు ఎవైనా ఉంటే వాటిని పరిష్కరిస్తామని



ప్రజా ప్రతినిధులు వెళ్ళడం ఎప్పుడు జరగలేదన్నారు. పల్నాడు ప్రాంతానికి కలగా ఉన్న జిల్లా ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయం, ఆటోనగర్, టిడ్కో ఇళ్ళు నియోజకవర్గంలో 20 వేల మందికి ఇళ్ళ పట్టాలు, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, టిటిడి కళ్యాణ మండపం ఏర్పాటు, వైఎస్సార్ స్మృతివనం, పాతకోటయ్యస్వామి ఆలయానికి మెట్ల మార్గం వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రూ.1000 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. మాచవరంలో రూ.11.45 కోట్లను సంక్షేమ పథకాల రూపంలో లబ్దిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. గ్రామంలో రూ.2.28 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి నిరంతరం

**: ఎమ్మెల్యే గోపిరెడ్డి**

**నరసరావుపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు గడిచిన మూడున్నర ఏళ్ళ కాలంలో నిరంతరాయంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. రెడ్డినగర్‌లో నిర్వహించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రూ.30 లక్షలతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, వాటర్ పైపులైన్లకు ఎమ్మెల్యే గోపిరెడ్డి ఈ సందర్భంగా శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్



కమిషనర్ డి.రవీంద్రతో పాటు స్థానిక రెడ్డినగర్ పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బాలుర పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు

**నరసరావుపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** పట్టణంలోని 27వ వార్డులో ఉన్న మున్సిపల్ బాలుర పాఠశాల నందు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంకా పట్టాభిరామిరెడ్డి దంపతుల ఆర్థిక సహకారంతో నిర్మించిన జలవారధిని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం పట్టాభిరామిరెడ్డి ఆర్థిక చేయూతను అందించడం సంతోషమన్నారు. పాఠశాలలో పాత భవనం నుంచి కొత్త భవనానికి అనుసంధానం చేస్తూ రామిరెడ్డి



దంపతులు వారధి నిర్మించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని తెలియజేశారు. నాణ్యమైన విద్యను ఇంగ్లీష్ మీడియంలో అందించడం జరుగుతుందన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** వైకాపా పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని పాలపాడు గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ అరవింద్‌బాబు ఇంటింటికి వెళ్ళి ప్రజల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు ప్రజా సమస్యల గురించి మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన సాగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ



నాయకులు పులిమి రామిరెడ్డి, విశ్వేశ్వరరావు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టీం ఎంపికలు

**నరసరావుపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా క్రికెట్ సంఘం అండర్-14 (బాలుర ) ఎంపికలు జరుగుతున్నట్లు జిల్లా సెక్రటరీ దాసరి రమేష్‌కుమార్, స్థానిక ఎస్‌కెఆర్‌బిఆర్ ఏసిఏ క్రికెట్ గ్రౌండ్ ఇన్‌ఛార్జి కె.వి.పురుషోత్తమరావులు శుక్రవారం తెలియజేశారు. ఈ నెల 11వతేదీన పిచుకలగుంట మైదానంలో సెలక్షన్స్ జరుగుతాయన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ సొంత కిట్ బ్యాగులతో రావాలన్నారు. అదే విధంగా సెలక్షన్స్‌లో పాల్గొనేందుకు 1-9-2008 తర్వాత డేట్‌ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ 31-10-2010లోపు ఉండాలన్నారు. క్రీడాకారులు తమ సర్టిఫికెట్‌లతో ఈ నెల 11వతేదీ ఉదయం 8 గంటలకల్లా మైదానంలో ఉండాలని దాసరి రమేష్‌కుమార్, కె.వి.పురుషోత్తమరావులు కోరారు.

## ఈపూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా చుండూరి

**వినుకొండ, డిసెంబర్9, ప్రభాతవార్త:** ఈపూరు వ్యవసాయ మార్కెట్‌యార్డు నూతన పాలకవర్గాన్ని






చుండూరి వెంకటేశ్వర్లు సతీమణి రాఘవమ్మ, చుండూరి వెంకటేశ్వర్లు సత్కరిస్తున్న ఎమ్మెల్యే బొల్లా

నియమిస్తూ ప్రభుత్వం జీ.వో విడుదల చేసింది. ఛైర్మన్‌గా శావల్యాపురం మండలం కారుమంచి గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు చుండూరి వెంకటేశ్వర్లు సతీమణి చుండూరి రాఘవమ్మ అలాగే వైస్ ఛైర్మన్‌గా బొల్లాపల్లి మండలం మేళ్లవాగు గ్రామానికి చెందిన బెల్లం శ్రీ రామిరెడ్డితోపాటు 17 మంది సభ్యులతో కూడిన పాలకవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సీనియర్ నాయకులుగా ప్రజల్లో మంచి పేరున్న చుండూరి వెంకటేశ్వర్లు సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి పదవులు నిర్వహించారు. నిబద్ధత కలిగిన నేతగా గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో చుండూరి గుర్తింపు పొందారు. శావల్యాపురం మండలంలో వైకాపా బలపడేందుకు చుండూరి ఎంతో శ్రమించారు. ఈ మేరకు పట్టణంలోని వైకాపా కారా ్యలయంలో చుండూరిని ఎమ్మెల్యే బొల్లా, నాయకులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. చుండూరి మాట్లాడుతూ పార్టీని మరింత బలపరిచేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే బొల్లాకు, ముఖ్యమంత్రికి, పార్టీ ముఖ్య నేతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బాలాజీ ఐటిఐ కాలేజిలో సిల్వర్ జూబ్లీ వేడకలు

**వినుకొండ, డిసెంబర్9, ప్రభాతవార్త:** విఠంరాజుపల్లిలోని శ్రీ బాలాజీ ఐటిఐ కాలేజి 25వ వార్షికోత్సవం ( సిల్వర్‌జూబ్లీ) వేడుకలు రెండు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కాలేజి యాజమాన్యం తెలిపారు. వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు రక్తదాన శిబిరం, శ్రీ సంకురాత్రి ఫౌండేషన్



సహకారంతో జయంతి హాస్పటల్ డాక్టర్ కాకాని సురేంద్ర, శ్రీ సాయి హాస్పటల్ సాయి ప్రేమ్, గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్ వైద్య బృందంచే ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించనున్నామన్నారు. బీపీ, షుగర్ తదితర రోగాలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గోకనకొండలో ఇదేం ఖర్మ పోస్టర్లు ఆవిష్కరణ

**వినుకొండ, డిసెంబర్9, ప్రభాతవార్త:** రాష్ట్ర తెదేపా పిలుపు మేరకు, పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు ఆదేశాల మేరకు మండలంలోని గోకనకొండ గ్రామంలో తెదేపా నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పోస్టర్లు ఆవిష్కరించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలు



ఎదుర్కొంటున్న సమస్యలను నమోదు చేసుకున్నారు. వైకాపా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని, చంద్రబాబునాయుడు సీఎం చేయడానికి కృషి చేయాలని చెప్పారు. ప్రజాసమస్యలు గాలికొదిలేసి వైకాపా పన్నులు, మద్యం, రేషన్ మాఫియాలతో దోపిడి చేస్తుందని ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రబీ సీజన్‌కు సంబంధించి పంట నమోదు చేసుకోవాలి

**దాచేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలోని రైతుల రబీ సీజన్‌కు సంబంధించి పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి డి.పాపకుమారి అన్నారు. స్దానిక వ్యవసాధికారి కార్యాలయం నందు శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి కార్యాక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రాలలో ఈ సీజన్‌కి సంబంధించి పంట నమోదు చేసించుకున్న రైతులకి ఫిజికల్ అక్నోలడ్జ్‌మెంట్‌ను ఇవ్వడం



జరిగింది. ఇంకా పియం కిసాన్‌కి సంబంధించి ఈకేవైసి చెయ్యని రైతులు వెంటనే మీ సేవా కేంద్రాల వద్దకు వెళ్ళి ఈకేవైసి చేయించుకోవాలని రైతులకు తెలియజేసారు. అదేవిధంగా ఈ కార్యాక్రమంలో హార్టీకల్చరల్ ఆఫీసర్ మోహన్ మాట్లాడుతూ మిరపలో ఇప్పుడు వస్తున్న నల్లతామర పురుగు యొక్క ఉధృతుని అరికట్టేం దుకు బ్లూ అట్టలు ఎకరానికి 25-30, తెల్లదోమకు పసుపు అట్టలు ఎకరానికి 25-30పెట్టుకోకో వాలని, పురుగు ఉధృతి ఎక్కువైతే సరైన సమయంలో పురుగు మందులు పిచికారి చెయ్యాలని రైతులకు సూచించారు. ఈ సమావేశంలో పశువైద్యాదికారి చెన్నయ్య, ఇరిగేషన్ అధికారి సౌజన్య, ఈఓపిఆర్‌డీ రాధామాధవిలత మరియు సొసైటి అధ్యక్షులు లింగారెడ్డి పాల్గోన్నారు.

## అనన్య హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** అనన్య హాస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ శుక్రవారం తెలిపారు. హాస్పటల్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం నిర్వహించే వైద్య శిబిరంలో రోగులకు జనరల్, నెమ్ము, విష జ్వరాలు, ఊపిరితిత్తుల వ్యాధులపై పరీక్షలు, వైద్య సలహాలు అందించడం జరుగుతుందన్నారు. బిపి, షుగర్, హిమోగ్లోబిన్, థైరాయిడ్, చెస్ట్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, డాక్టర్ సింగరాజు విద్య కోరారు.

## బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా దండా వెంకట శ్రీనివాస కుమార్



**చిలకలూరిపేట, డిసెంబర్9, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన దండా వెంకట శ్రీనివాస కుమార్ నియమితులయ్యారు. శుక్రవారం ఈ మేరకు పార్టీ ఉపాధ్యక్షుడు డి పుల్లయ్య ఈ నియామక పత్రాన్ని దండా వెంకట శ్రీనివాస కుమార్‌కు అందచేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపినాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## నాదెండ్ల మండలంలో నేడు విద్యుత్ నిలిపివేసే ప్రాంతాలు

**నాదెండ్ల, డిసెంబర్9, ప్రభాతవార్త:** మండలంలో నేడు నరసరావుపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా సాతులూరు, చందవరం, గొరిజవోలు, సంకురాత్రిపాడు, దొండపాడు, పొనుగుపాడు, గ్రామములలోని గృహ, వాణిజ్య, చిన్న, భారీ పరిశ్రమలు, వ్యవసాయమునకు ఉదయం 9గంటలనుండి మద్యాహ్నం 12గంటల వరకు, మరియు మద్యాహ ్నం 2.30గంటల నుండి సాయంత్రం 4గంటలవరకూ, నాదెండ్ల గ్రామములో ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 2గంటల వరకూ విద్యుత్‌సరఫరా నిలిపియేయబడుతుందని, అదేవిధంగా పట్టణంలో రెండవ శనివారం సందర్భంగా సబ్‌స్టేషన్లలో మరమ్మత్తుల కారణంగా ఉదయం 9గంటలనుండి మద్యాహ ్నం 2గంటల వరకూ చిలకలూరిపేట టౌన్ పరిధిలో అన్ని ప్రాంతములలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ ఇఈఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకించవలసినదిగా ఆయన కోరారు.

## దండమూడి బ్రహ్మయ్య భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, డిసెంబర్9, ప్రభాతవార్త:** మండలంలోని మిట్టపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దండమూడి బ్రహ్మయ్య మృతిచెందారు. కాగా శుక్రవారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు బ్రహ్మయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బ్రహ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, నాదెండ్ల మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, పార్లమెంట్ నాయకులు నాగభైరు ఆంజనేయులు, రాజు, కొత్తమోహన్, శ్రీను తదితరులు పాల్గొని తమ సంతాపం తెలియచేశారు.

